విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 18, ఆగష్టు 2024

యాలూరి స్వామి రెడ్డి ఆశయ సాధనకై ఉద్యమించాలి : సీపీఐ

విశాలాంధ్ర- నందికొట్కూరు : భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుల్లో ఒకరు, స్వాతంత్ర సమరయోధుడు యాలురి స్వామి రెడ్డి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడులు పిలుపునిచ్చారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని జైకిసాన్ పార్క్ నందు సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన యాలూరి స్వామి రెడ్డి 43వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు, రంగరాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో పగిడ్యాల మండలం బీరవోలు గ్రామంకు చెందిన స్వామి రెడ్డి 16 ఏళ్ల వయసులోనే భీకరంగా సాగుతున్న స్వతంత్ర ఉద్యమంలో పులి పిల్ల లాగా పాల్గొని పేరు గాంచారన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొనే వారి ఉపన్యాసాలకు ప్రేరేపితుడై 1929లో సైమన్ కమిషన్ మద్రాసు వచ్చిన సందర్భంగా కమిషన్‌కు వ్యతిరేకంగా పచ్చాయప్ప కళాశాలలో చదువుతూ పోరాడి అరెస్టయ్యారని, ఉప్పుసత్య గ్రహంలో పాల్గొని అరెస్ట్ అయిన ప్రముఖులలో స్వామిరెడ్డి ఒకరన్నారు. గాంధీజీ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొన్నారని, మద్యపాన వ్యతిరేక ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి నందికొట్కూరు నియోజకవర్గంలో వాలంటీర్లను ఏర్పాటు చేసి నాటు, సారాబట్టీలను కల్లు దుకాణాలను మూయించేశారన్నారు. పన్ను కట్టలేదని రెవెన్యూ వారు చెరుకు చర్ల జంగం తిప్పయ్య ఎద్దుల్ని వేలం వేస్తుంటే స్వామి రెడ్డి అడ్డుకున్నడని దీంతో వేలంపాట పాడదానికి ఎవరూ ముందుకు రాలేదన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని బళ్లారి, అనంతపురం, కడులూరు జైల్లో 16 నెలల శిక్ష అనుభవించారన్నారు, కర్నూలు జిల్లా సీపీఐ ప్రధాన కార్యదర్శిగా పని చేశారన్నారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించిన తన శేష జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసి నంద్యాలలో టీచర్ పుల్లోజీరావు ఇంట్లో ఉంటూ అనారోగ్యానికి గురై కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మరణించడం జరిగిందన్నారు. ఆయన జ్ఞాపకార్థం కర్నూలులో ఆయన పేరు మీద స్వామి రెడ్డి నగర్, సున్నిపెంటలో పార్టీ కార్యాలయానికి స్వామిరెడ్డి పేరు పెట్టారని గుర్తు చేశారు. తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పేద ప్రజల విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగధనుడు ప్రజల హృదయాలలో నిలిచిన చిరస్మరణీయుడు అమరజీవి కామ్రేడ్ స్వామి రెడ్డి గారని కొనియదారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాం మూర్తి, శ్రీశైలం నీటి ముంపు నిరుద్యోగుల సంఘం మాజీ జిల్లా కార్యదర్శి గుంపుల వెంకటేశ్వర్లు, సిద్దేశ్వరం అలుగు నిర్మాణ పోరాట కమిటీ అధ్యక్షులు వేణుగోపాలరావు సీపీఐ నాయకులు రమేష్ బాబు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రజితమ్మ, సీపీఐ పగిడ్యాల మండల కార్యదర్శి మజీద్, విద్యార్థి యువజన సంఘాల నాయకులు దినేష్, నరసింహ, శేఖర్ నాయుడు, రంగస్వామి ఏఐటీయూసీ నాయకులు జగదీష్, మున్నా, ప్రతాప్,దేవనూర్ రమణ, పోచయ్య, పక్కిరయ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయండి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-డోన్ : సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో విశాఖ నగరం నందు ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సుంకయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.లక్ష్మీ నారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం పుల్లయ్య అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ కార్మిక పక్షపాతిగా ఏఐటీయూసీ ఎర్రజెండా నాయకత్వమున కార్మిక, ఉద్యోగ, వ్యతిరేక విధానాలపై ఎన్నో పోరాటాలు త్యాగాలు జైలునిర్బంధాలు ఎదుర్కొని ఎదురు నిలిచి పోరాడిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గ కార్యదర్శి జి.అబ్బాస్, సీపీఐ పట్టణ కార్యదర్శి బి.నారాయణ, సీపీఐ మండల సహాయ కార్యదర్శిలు వరదరాజులు, హుస్సేన్ పీరా, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జిలేఖ, జిల్లా కోశాధికారి ఎస్తేరమ్మ, డోన్ ప్రాజెక్ట్ అంగన్వాడి యూనియన్ నాయకురాలు మల్లికా, స్వర్ణలత, మస్తాన్ బి.నిర్మలమ్మ, ఆటో యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అన్వర్, హమాలి యూనియన్ నాయకులు భాస్కర్, సుంకన్న, గఫూర్, సెంట్రింగ్ యూనియన్ నాయకులు సుధాకర్, నాయుడు, రెహమాన్, ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు శ్రీరాములు, మున్సిపల్ యూనియన్ నాయకులు చంద్ర, కార్మిక నాయకులు తోపాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

తహసీల్దార్ సంతకం ఫోర్జరీపై కేసు నమోదు

విశాలాంధ్ర-అవుకు: తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ పట్టా పుట్టించిన వ్యాపర్ల సుబ్బారెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజా రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మండలం లోని శివవరం గ్రామానికి చెందిన వ్యాపర్ల సుబ్బారెడ్డి తన సంతకాన్ని ఫోర్జరీ చేసి గుత్తి లలితమ్మ పేరు మీద నకిలీ పట్టా పుట్టించాడని డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. టీడీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సుబ్బారెడ్డి, గుత్తి లలితమ్మను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

సీఐని కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : పట్టణంలో కోవెలకుంట్ల సర్కిల్ కార్యాలయంలో నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన హనుమంతు నాయక్ శనివారం కోవెలకుంట్ల మండలంలోని టీడీపీ నాయకుడు పి.శేఖర్, రవి కార్యకర్తలతో కలిసి సర్కిల్ కార్యాలయంలోని సీఐను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

రుద్రవరం ఎస్సైగా వరప్రసాద్

విశాలాంధ్ర - రుద్రవరం: రుద్రవరం మండల ఎస్సైగా శనివారం వరప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవెలకుంట్లలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తనను పోలీస్ ఉన్నతాధికారులు రుద్రవరం మండలానికి బదిలీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే శనివారం రుద్రవరం ఎస్సైగా విధులను స్వీకరించడం జరిగిందన్నారు. మండలంలో శాంతి భద్రతల పట్ల ప్రత్యేకంగా నిఘా ఉంచి, ప్రజలు సుఖశాంతులతో జీవించేందుకు తమ వంతుగా సిబ్బందితో కలిసి విధులను నిర్వహించడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు.

సిబ్బంది రోగులతో స్నేహపూర్వకంగా ఉండాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఆస్పత్రికి వచ్చిన రోగులతో వైద్య సిబ్బంది స్నేహపూర్వకంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకట రమణ సిబ్బందికి సూచించారు. బండి ఆత్మకూరు మండలం నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ శనివారం సందర్శించారు. నారాయణపురంలోని ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషెంట్ సమాచారాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న వైద్య సిబ్బందికి వచ్చి రోగులతో స్నేహపూర్వకంగా ఉండాలని, వారికి కావలసిన సౌకర్యాలను చేకూర్చాలని తెలియపరిచారు. చిన్న పిల్లలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆశా వర్కర్లు, రోగులకు అందుబాటులో ఉండాలని, ఎవరు నిర్లక్ష్య ధోరణితో ఉండకుండా ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.

ముస్లీం జేఏసీ నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర - నంద్యాల : స్థానిక జేకే ఫంక్షన్ హాల్‌లో నంద్యాల ముస్లిం జేఏసీ నూతన కార్యవర్గ ఎన్నికలను ఎస్ఎండీ అబులైస్, అబ్దుల్ సమద్, ఎన్ఎం జేఏసీ వ్యవస్థాపకుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో మౌలానా అబ్దుల్లా రషాదిని కన్వీనర్, అబ్దుల్ గఫార్ సామిల్, సద్దాం హుస్సేన్‌లను కన్వీనర్లుగా, ఇంకొక 22 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఎస్ఎండీ అబులైస్, ఎస్.అబ్దుల్ సమద్, అతాఉల్లా ఖాన్ ఈ కార్యవర్గానికి మార్గదర్శకులుగా, గౌరవ సలహాదారులుగా ఉంటారని కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా ముఫ్తి రఫీ, మౌలానా హఫీజ్ అంజద్, ఎస్.జుబైర్ బాష, బాబా ఫక్రుద్దీన్ ఇన్సాఫ్, బాబుల్లా అవాజ్, అక్బర్ హుస్సేన్ ఎంఐఎం, కోహినూర్ మహబూబ్ బాష, మస్తాన్ ఖాన్ ప్లంబర్ అసోసియేషన్, అబ్దుల్ అలీమ్ జేఐహెచ్, దస్తగిరి, అబ్దుల్లా కాంట్రాక్టర్, ఇమ్రాన్ పాషా, ఆల్ మెవ, జెడ్ ఏం అల్తాఫ్ హుస్సేన్, ఎస్పి బాషా ఆడిటర్, మొయినుద్దీన్ ఖాద్రి మంజు బాష దర్గా, అర్షద్ హుస్సేన్ మార్కెట్, ఇజాజ్ హుస్సేన్ ఎస్డిపిఐ, అఫ్జల్ టిడిపి, సర్దార్ కార్పెంటర్, జాకీర్ అలీ ఖాన్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - డోన్ : పట్టణంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, నిర్మాణం చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడులు అన్నారు. శని వారం డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, రామాంజనేయులు, రంగనాయుడులతో పాటు సీపీఐ బృందం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పి.సుంకయ్య, కె.రాధాకృష్ణ, మోటా రాముడు, సీపీఐ ప్యాపీలి మండల కార్యదర్శి పి.వెంకటేష్, బేతంచెర్ల మండల కార్యదర్శి వై.భార్గవ్, డోన్ పట్టణ కార్యదర్శి బి.నారాయణ, డిహెచ్ పియస్ జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్, డోన్ మండల సహాయ కార్యదర్శులు హుస్సేన్ పీరా, వరద రాజు, బేతంచెర్ల సీపీఐ మండల సహాయ కార్యదర్శి టి.తిరుమలేష్‌లు కలిసి కోట్లకు అభినందనలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో నిత్యం కరువు, వెనుకబాటు తనం వల్ల,గత పాలకుల నిర్లక్ష్యం వైఖరి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేవన్నారు. డోన్‌లో జాతీయ మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కోరారు. రుద్రాక్ష గుట్ట బాధితులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, హంద్రీనీవా కాలువ ద్వారా నియోజకవర్గంలోని చెరువులో అన్నిటికీ మీరు నింపాలన్నారు. చెరువులేని గ్రామాలకు, నీటి కుంటలు, చెక్ డ్యామ్‌లు నింపాలన్నారు. ప్యాపిలిలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ప్యాపిలి బేతంచర్లలో సబ్ ట్రెజరీలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రణాళిక ప్రకారం డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. కోట్ల సానుకూలంగా స్పందించారు.

స్వామి రెడ్డి ఆశయాలను సాధిస్తాం : సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: స్వాతంత్ర సమర యోధులు ఉమ్మడి జిల్లాల సీపీఐ జిల్లా కార్యదర్శి, దివంగత కామ్రేడ్ స్వామిరెడ్డి ఆశయాలను సాధిస్తామని ఆ పార్టీ నాయకులు తెలిపారు. కామ్రేడ్ యాలూరు స్వామిరెడ్డి 43వ వర్ధంతి సందర్భంగా సీపీఐ నంద్యాల పట్టణ సమితి ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల ఉపన్యాసాలకు ప్రభావితుడై పదహారేళ్ల వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, దేశ స్వాతంత్రం కోసం భూస్వామ్య, పెత్తందారీ వ్యతిరేకంగా రైతాంగ వ్యవసాయ కార్మికులకు కార్మికుల బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడిన మహోన్నత నాయకుడు అని కొనియాడారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం లాంటి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న స్వామిరెడ్డి 1952లో పదహారు నెలల జైలు శిక్ష అనుభవించిన సందర్భంలో ఏ మాత్రం వెనుకాడకుండా నందికొట్కూరు ప్రాంతంలో మద్యపానంకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించి సారా బట్టీలను, కల్లు దుకాణంలను మూయించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అలాంటి నాయకుని స్ఫూర్తితో నేటితరం నాయకులు సోషలిస్టు సమాజ నిర్మాణమే ధ్యేయంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు హరినాథ్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, జిల్లా కోశాధికారి సుశీలమ్మ, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సాల మద్దిలేటి, రామయ్య, నాగేశ్వరరావు, రంగారెడ్డి, షేక్షావలి, ఇమ్మానియేలు తదితర నాయకులు పాల్గొన్నారు.

దద్దనాల ప్రాజెక్టుకు నీరు అందించాలి : ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర - బనగానపల్లె: ఎస్సార్‌బీసీ ఎత్తిపోతల పథకం ద్వారా దద్దనాల ప్రాజెక్టుకు నీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ఒకే ఒక మైనర్ ఇరిగేషన్ (ప్రాజెక్ట్) మండలంలోని పాతపాడు గ్రామం వద్ద ఈ ప్రాజెక్టును నిర్మించారని, దీని కింద ప్రత్యక్షంగా 1516 ఎకరాలకు పరోపరక్షంగా బోర్ల ద్వారా పదివేల ఎకరాలకు సాగునీరు, 20 గ్రామాలకు సాగు తాగు అందుతుందన్నారు. దద్దనాల ప్రాజెక్టుకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి హాయంలో 1959లో శంకుస్థాపన చేశారని, పెండేకంటే వెంకటసుబ్బయ్య ఈ ప్రాజెక్టును పూర్తి చేశారని, దీని నీటి నిలువ సామర్థ్యం 0.02 టీ ఎంసీలు 150 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారని తెలిపారు. కొన్ని సంవత్సరాలపాటు ఈ ప్రాంత ప్రజలు దద్దనాల చెరువు నీటి తో రెండు కార్లు పంటలు పండించుకునేవారని తెలిపారు. కాలకరమైన భూగర్భ జలాలు అడుగంటాయని, దీనికి తోడు ప్యాపిలి మండలం జలదుర్గం వద్ద కొండలపై వచ్చే వర్షపు నీటికీ అడ్డుకట్ట వేస్తూ పెద్ద చెక్ డ్యామును నిర్మించారని, దీంతో వర్షము నీరు రావడానికి దద్దనాల ప్రాజెక్టుకు ఆటంకం మారిందన్నారు. ఎస్సార్‌బీసీ నుంచి నీరు ఎత్తిపోసే పథకం పనులను అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుతం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సుమారు రూ.21.01 కోట్ల నాబార్డు నిధులతో 2018 మార్చి మూడవ తేదీన భూమి పూజ చేసి పైపులైన్ పనులు 9 నెలలు పూర్తి చేశారన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల బనగానపల్లి పాతపాడు, యాగంటిపల్లి, మిరాపురం సాధు కొట్టం, చిన్నరాజుపాలెం, పెద్దరాజుపాలెం, పసుపుల తండా, యానగండ్ల, ఇల్లూరు కొత్తపేట, కాపులపల్లి గులాం నబి పేట, ఆమదాల, బిజీనేముల తదితర 20 గ్రాములు సాగునీరు తాగునీటి సమస్య తీరేదనరు. గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకం నిర్వీర్యం చేసింది అన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు సుబ్బయ్య, బాలసంజీవులు, శివ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ స్వామి రెడ్డి ఆశయ సాధనకు కృషి

విశాలాంధ్ర-డోన్ : కామ్రేడ్ స్వామి రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని కృషి చేస్తామని సీపీఐ నాయకులు స్పష్టం చేశారు. శనివారం డోన్ పట్టణంలో నక్కి రామన్న భవనంలో సీపీఐ అగ్రనాయకుడు 43వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, పట్టణ కార్యదర్శి బి నారాయణలు మాట్లాడుతూ 1976లో కడుగట్టిన ముఠా పెత్తందారికి విధానానికి వ్యతిరేకంగా డోన్ తాలూకాలో సీపీఐ ఆవిర్భావానికి పునాదివేసిన వారిలో కామ్రేడ్ వై స్వామి రెడ్డి ఒకరన్నారు.కర్నూలు జిల్లా సీపీఐ ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా ఉన్నారని,జిల్లా నిర్మాణం బాధ్యుడిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి డోన్ తాలూకా పడమటి గ్రామాల పత్తికొండ తాలూకా సరిహద్దుగా ఆనుకొని మారెళ్ళ, రామ కొండ గ్రామాలు ఉన్నాయన్నారు.ఆనాడు మారేళ్ల గ్రామానికి చెందిన పత్తికొండ తాలూకా సీపీఐ కార్యదర్శిగా ఉన్న కామ్రేడ్ చదువుల చదువుల రామయ్య తో కలిసి డోన్ తాలూకులో ప్రథమంగా బి.రామదుర్గం, ఎద్దుపెంట, తాడూరు, కటారుకొండ గ్రామంలో సీపీఐ విస్తరించడానికి స్వామి రెడ్డి స్వయంగా పర్యటించి పెత్తందారుల దౌర్జన్యాలకు, పెతందార్లకు అండగా ఉన్న ముఠా రాజకీయ నాయకుల దృశ్యాలను ఎండగడతూ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని నూతనంగా సీపీఐ లోకి వచ్చిన పార్టీ కార్యకర్తల్లో మనో ధైర్యాన్ని నింపారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి వరదరాజులు, హుస్సేన్ పీరా, నాయకులు అబ్బాస్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

మంత్రిని కలిసిన రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర - నంద్యాల : స్థానిక టీడీపీ కార్యాలయం నందు నంద్యాల మెట్టపాలెం రైతు సంఘం అధ్యక్షులు ఎస్‌కె మహమ్మద్ యూనస్, ఉపాధ్యక్షులు చింతల నాగ కుమార్, కొమ్ము శ్రీహరి, కరీం, మునవర్, గోవర్ధన్ రెడ్డి, ఖాదర్ బాష వారి బృందం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోరే పార్టీ ఏదైనా ఉందంటే అది టీడీపీ అని, రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.

ఘనంగా కామ్రేడ్ సామిరెడ్డికి నివాళి : సీపీఐ

విశాలాంధ్ర - మహానంది : మండలంలోని అబ్బీపురం గిరి జన కాలనీలో స్వాతంత్ర సమర యోధుడు కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు కామ్రేడ్ స్వామి రెడ్డి చిత్రపటానికి సీపీఐ మండల కార్యదర్శి సామేలు, మహిళా సమైక్య నాయకురాళ్లు లక్ష్మీదేవిలు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. సీపీఐ అబ్బీపురం శాఖ కార్యదర్శి లక్ష్మయ్య, లక్ష్మి, వీరమ్మ, అంజనమ్మ, నీలమ్మ, పార్వతి, ఉసేని, చిన్న ఆంజనేయులు, చిన్న నరసింహులు పాల్గొన్నారు.

ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయం నందు ఆత్మకూరు సీపీఐ తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమర యోధుడు ఉమ్మడి కర్నూలు జిల్లా పూర్వ కార్యదర్శి కామ్రేడ్ యాలూరి స్వామి రెడ్డి 43వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేజీ రోడ్డు హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు చాంద్ బాష, రజాక్ మియా, జాకీర్, నాగన్న, మాబాష, సోఫిసా, వలి, మహిళా సంఘం తాలూకా కార్యదర్శి ముర్తుజాబీలు పాల్గొన్నారు.

రేపు నూతన బస్సు సర్వీస్ ప్రారంభం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని గోరుమానుపల్లి మీదుగా బనగానపల్లి ఆర్టీసీ డిపో అధికారులు తాడపత్రికి ఈ నెల 19న నూతన బస్ సర్వీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మండల టీడీపీ అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాలతో నూతన బస్ సర్వీస్ ను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఉదయం 7.30, బనగానపల్లిలో బయలుదేరి బస్సు కొలిమిగుండ్లకు వచ్చి నాయునిపల్లి, పెట్నికోట, గోరుమానుపల్లి, తుమ్మలపెంట మీదుగా తాడపత్రికి 9:45 చేరుకుని, తాడపత్రి నుండి బనగానపల్లెకు ఉదయం 10 గంటలకు తిరిగి బయలుదేరుతుందన్నారు. మధ్యాహ్నం 1.00గంటకు బనగానపల్లి నుండి తాడపత్రికి చేరుకుని, తిరిగి 3:30 గంటలకు తాడపత్రి నుండి బనగానపల్లెకు బయలుదేరుతుందన్నారు. నాలుగు గ్రామాల ప్రజలకు నూతన బస్సు సౌకర్యం ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజల రవాణా సౌకర్యార్థం నూతన బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే నూతన సర్వీసును ఏర్పాటు చేయడంపట్ల కృతజ్ఞతలు తెలిపారు.

వీపనగండ్లలో పొలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర - మిడుతూరు : మండలంలోని వీపనగండ్ల గ్రామంలో శనివారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఎం.పీరునాయక్ ఆధ్వర్యంలో గ్రామ రైతులు, గ్రామస్థాయి వ్యవసాయ సహాయకులు ఎం.రాము, అనురాధ అందరు కలిసి మట్టి నమూనాలు సేకరించడం, విత్తన శుద్ధి ఎలా చేసుకోవాలో రైతులకు చూపించడం జరిగిందన్నారు. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

ఎస్సైగా ఎన్.రామ మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - మహానంది: మహానంది నూతన ఎస్ఐగా ఎన్.రామ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. శనివారం మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. కోవెలకుంట్ల మండలం రేవనూరు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం వెలుగోడు మండలానికి బదిలీ చేయడం జరిగింది. అక్కడ ఆయన జాయిన్ కాకుండానే, సాధారణ బదిలీల్లో భాగంగా మహానంది పోలీస్ స్టేషన్‌కు ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో, ఈ మేరకు ఎస్సైగా రామ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రైవేట్ వైద్యుల నిరసన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా నగరంలో లేడీ డాక్టర్‌పై అత్యాచారం, హత్యకు నిరసనగా ప్రైవేటు వైద్యులు శనివారం నిరసన తెలియజేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపులో భాగంగా డాక్టర్స్ అసోసియేషన్ తరపున సమావేశం నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి విధులను బహిష్కరించారు. అత్యవసర కేసులు మినహా వైద్యులు ఎవరు పేషంట్లను చూడకూడదని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రామలింగారెడ్డి, అధ్యక్షులు డాక్టర్ రామగోపాల్ రెడ్డి, డాక్టర్ కృష్ణమోహన్ రెడ్డి, డాక్టర్ లక్ష్మిశేఖర్ రెడ్డి, డాక్టర్ ఏవి రామసుబ్రహ్మణ్యం, డాక్టర్ వసంత, డాక్టర్ గణపతి రావు, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - పాములపాడు : రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం, తదితర మహిళా కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలని, అర్థాంతరంగా రాజకీయ వేధింపులు చేస్తూ మహిళా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం తగదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రాజకీయాలకతీతంగా ఏ ప్రభుత్వం వచ్చిన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న స్కీం మహిళా కార్మికుల పట్ల అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అక్రమ తొలగింపులు చేయడం తగదన్నారు. మధ్యాహ్న భోజన పథకం, స్కూల్ స్కావెంజర్స్ తదితర కార్మికులు పేద మధ్యతరగతి కి చెందిన కార్మికులని అలాంటి వారిపై రాజకీయాల చేసి 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్న వారిని ఆక్రమంగా, అర్థంతరంగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించడం చాలా బాధాకరమన్నారు.ఇప్పటికే కార్మికుల తొలగింపు ఆపలని రాష్ట్ర వ్యాప్త మంత్రులను, అధికారులను కోరడం జరిగిందని అయినా తొలగింపులు ఆగడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం చెప్పేదొకటి చేసేది ఒకటా అని వారు ప్రశ్నించారు. నెలకు వేయి నుంచి పదివేలు సంపాదించని కార్మికులపై ప్రతాపం చూపడం తగదన్నారు. తక్షణమే రాజకీయ వేధింపులు ఆపాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటరమణ, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, చంద్రన్న, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అందించండి : ఎంపీ బైరెడ్డి శబరి

విశాలాంధ్ర - నందికొట్కూరు: ప్రభుత్వ మెను ప్రకారం విద్యార్థులకు అన్ని స్కూల్లలో మధ్యాహ్న భోజనం అందించాలని, కొందరు మధ్యాహ్న భోజనం నిర్వాహకుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, అలాంటి వారి పద్ధతి మార్చుకోవాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని మహాత్మగాంధీ మెమోరియల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం పరిస్థితిపై నంద్యాల ఎంపీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె తెలియజేస్తూ ప్రభుత్వం అందించే మెను ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, నాణ్యమైన ఆహారంతో పాటు వంట శాలలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. కొందరు నిర్వాహకులపై ఎంపీ శబరి అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలల హెచ్‌ఎంలు మధ్యాహ్న భోజనంపై దృష్టి పెట్టాలని, ఎంఈవో నిరంతర పర్యవేక్షణ అవసరం అని ఆమె సూచించారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలు వినతి పత్రం ద్వారా ఎంపీ శబరికి విన్నవించుకున్నారు. నందికొట్కూరు పట్టణంలోని తన ఇంటి వద్దనే ఉండి వందలాది మంది వినతి పత్రాలు తీసుకొని కొన్ని సమస్యలు ఫోన్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల సమస్యలు కొన్ని అక్కడికక్కడే పరిష్కరించారు. మరి కొన్ని వినతి పత్రాలను పరి ష్కారం కోసం ఆయా శాఖల అధికారులకు పంపారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, కాకరవాడ చిన్న వెంకటస్వామి, అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్న వేదవతి

విశాలాంధ్ర -హొళగుంద : మార్లమడికి సమీపంలో ప్రవహించే వేదవతి నది శనివారం వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తుంది. నది పైభాగంలో గుంతకల్, ఉరవకొండ, హలహర్వి, బళ్ళారి, మోక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి నదిలో భారీ స్థాయిలో వరద నీరు ప్రవహించాయి. నదిలో వంద్రు, నురుగునీరు ప్రవహించ డంతో పాటు ప్రజలు తాండోప తండాలుగా వచ్చి తిలకించారు. వేదావతి కాజ్వే వేను తాకుతూ వరద నీరు ప్రవహిస్తున్నాయి. దాదాపు నదిలో 8 అడుగుల ఎత్తు నీరు కిందకు ప్రవహిస్తున్నాయి. నదిలో నీటి ప్రభావం ఉధృతంగా ప్రవహించడం వల్ల నది తీర ప్రాంతాల రైతులకు సాగునీటికి ఇబ్బంది లేకుండా పోయింది. నది కాజీలపై వాహనాల రాకపోకలు యధావిధిగ కొనసాగాయి. మరో రెండు అడుగులు వరద నీరు ఎత్తుగా ప్రవహిస్తే కాజ్వేపై నీరు ప్రవహించి ఇరు రాష్ట్రాల రాకపోకలు నిలిచిపోతాయి. నదిలో నీరులేక వెల వేల పోగా నేడు వరద నీటితో కళకళలాడుతుంది వరద నీటితో కోకిల తోట, ముద్దటమాగీ, మార్ల మడికి, హొళగుంద గ్రామాల రైతుల పొలాలకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు జరుగుతుంది. నదిలో భారీ స్థాయిలో నీరు ప్రవహించడం వల్ల నది తీర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి : పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పత్తికొండలో ఘనంగా నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే పతాకాన్ని నియోజకవర్గ అధ్యక్షులు ఎం.సాలు రంగడు ఆవిష్కరించారు. నాలుగు స్తంభాల కూడలి దగ్గర ఏర్పాటుచేసిన సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, టీడీపీ రాష్ట్ర నాయకులు ముత్యాల తిరుపాల్, రామానాయుడు, బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ గోవర్ధన్ నాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి సీజీ రాజశేఖర్, సీఐటీయూ జిల్లా నాయకులు వెంకటేశ్వర రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు చిరంజీవి హాజర య్యారు. ఈ సందర్భంగా పి.రామ చంద్రయ్య మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో నాలుగో స్తంభమని, ప్రభు త్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు సమాచారాన్ని చేరవేస్తారని తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఏవైనా సమస్యలు వస్తే వామపక్ష పార్టీలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయన్నారు. ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఎం.రంగన్న అధ్యక్షతన జరిగిన సభలో నియోజకవర్గ కార్యదర్శి ఓబులేసు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, కారన్న, పెద్ద ఈరన్న, బీజేపీ సాంస్కృతిక జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఏపీయూడబ్ల్యూజే నాయకులు నాగరాజు, హనుమంతు, లక్ష్మీనారాయణ, మధు గౌడ్, మంజునాథ్, చంద్రశేఖర రావు, మురళి, శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బాలికపట్ల అసభ్య ప్రవర్తన.. వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - కర్నూలు క్రైం : బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కల్లె శివకుమార్ (30)ను అరెస్ట్ చేసినట్లు వన్ టౌన్ పోలీసుస్టేషన్ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూల్ నగరం జోహారాపురం ఇందిరమ్మ కాలనీకి చెందిన కల్లె శివకుమార్ మైనర్ బాలికపై అసభ్యకరంగా వ్యవహరించాడని వచ్చిన ఫిర్యాదు మేరకు విచారించి, పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. నిందితున్ని కర్నూలు కోర్టులో హాజరు పరచగా ఈ నెల 30న న్యాయమూర్తి రిమాండ్ విధించారన్నారు. ఈ సమావేశంలో ఎస్సై సోమ్లా నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

అన్న క్యాంటిన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరంలోని పరిమళ నగర్ నందు ప్రారంభానికి సిద్ధమైన అన్న క్యాంటిన్‌ను శనివారం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పరిశీలించారు. వీకర్ సెక్షన్ కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఈ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం మంచినీటి బోరు ఏర్పాటు

విశాలాంధ్రు- హొళగుంద : మండలంలోని నేరనికి గ్రామ ప్రజలకు తాగునీటి అవసరాల కోసం మండల నిధుల ద్వారా రెండు కొత్త మంచినీటి బోరు ఏర్పాటు చేశామని సర్పంచ్ వన్నమ్మ అన్నారు. శనివారం గ్రామంలో కొత్త మంచినీటి బోరు కోసం పూజలు నిర్వహించి దాదాపు 500 అడుగుల వరకు బోరును త్రవ్వారు. మంచినీటి బోరు వల్ల ప్రజలకు మంచినీటి సరఫరా చేస్తామన్నారు. మంచినీటి బోరు సకాలంలో మంజూరు చేయడంతో ప్రజల కష్టాలు తీరుతాయని ప్రజలు నీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని వృథా చేయొద్దని విజ్ఞప్తి చేశారు. పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎస్కే సోమప్ప, వీర నాగప్ప ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యా కమిటీ చైర్మన్‌గా నాగేంద్ర

విశాలాంధ్ర-పత్తికొండ: మండలంలోని అటికెలగుండు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా వైసీపీకి చెందిన బోయ నాగేంద్ర ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. ఈ ఎన్నికలు టీడీపీ వారు, తమ పార్టీకి సంబంధించిన వాళ్ళు చైర్మన్‌గా ఉండాలని పట్టుబట్టడంతో చైర్మన్ ఎంపిక వాయిదా వేయడం జరిగింది. శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో చైర్మన్ ఎంపిక చేపట్టడంతో గ్రామానికి చెందిన బోయ నాగేంద్ర ఏకగ్రీవంగా ఎంపిక కావడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు, వైసీపీ నాయకులు బాబు రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర -దేవనకొండ : ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని బేతపల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. కోడుమూరు మండలం, కల్లపరి గ్రామానికి చెందిన బోయ మల్లికార్జున (36)ప్రమాదవశాత్తు తన ట్రాక్టర్‌ను అదుపు చేయలేకపోవడంతో ట్రాక్టర్ పల్టీ కొట్టింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ శ్రీనివాసులు తెలిపారు.

ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కృష్ణగిరి: ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక పోలీస్ స్టేషన్ పరిధి పెద్దొడ్డి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులకు వివరాల మేరకు గ్రామానికి చెందిన మొండెం రామకృష్ణ (54) వ్యవసాయ కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవారని వారన్నారు. శుక్రవారం రాత్రి తాను నివాసం ఉంటున్న రేకుల షెడ్డుకు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ ఉందన్నారు. వర్షం రావడం వల్ల ప్రమాదవశత్తు విద్యుత్ తీగే అర్త్ కావడంతో డ్రమ్ములో ఉన్న నీళ్లు తీసుకోవడానికి వెళ్లి రేకుల షెడ్డు పట్టుకున్న రామకృష్ణకు కుడి చేతికి విద్యుత్ షాక్ తగిలిందన్నారు. కుడి, ఎడమ వీపుపై గోకుడు గాయాలు అయ్యాయన్నారు. విద్యుత్ షాక్ గురైన రామకృష్ణ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు వారు తెలిపారు. భార్య మొండెం రంగమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

- కర్నూలులో ఘనంగా 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- కీర్తన అనాథ శరణాలయంలో అన్నదానం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హామీ ఇచ్చారు. శనివారం ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 67వ వార్షికోత్సవం పురస్కరించుకొని నగరంలోని వెంకటరమణ కాలనీలో ఉన్న కీర్తన అనాథ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అంతకు ముందు ఏపీయూడబ్ల్యూజే పతాకాన్ని సీనియర్ జర్నలిస్టు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్వీ సుబ్బయ్య ఎగురవేశారు. అనంతరం పిల్లల మధ్య ఎమ్మెల్యే దస్తగిరి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అనాథ శరణాలయం పిల్లలకు ఎమ్మెల్యే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారితో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మీడియా 4వ ఎస్టేట్ అన్నారు. ప్రజలకు, పాలకులకు మధ్య వారధిగా అంటూ సమాజంలో ఎక్కడ ఏ మూలకు ఏమి జరిగినా, ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం ఏపీయూడబ్ల్యూజే చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జర్నలిస్టులు ప్రస్తుతం అనుభవిస్తున్న అక్రిడేషన్, బస్ పాస్, హెల్త్ కార్డులు, ఇన్స్యూరెన్స్, ఇళ్ళ స్థలాలు తదితరాలు అన్ని ఏపీయూడబ్ల్యూజే సాధించినవే అన్నారు. జర్నలిస్టులకు రక్షణగా, వారిపై ఎక్కడా ఏమి జరిగినా అండగా అంటూ చేస్తున్నా పోరాటం మరు వలేనిది అన్నారు. సీఎం చంద్ర బాబు మీడియాకు స్నేహితుడని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం ఆయనతోనే సాధ్యం అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు అన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఐజేయూ నాయకులు కొండప్ప, కె.నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ సలహాదారులు వైవీ కృష్ణా రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ.ఎన్. రాజు, కె.శ్రీనివాస్ గౌడ్, ఆంధ్ర జ్యోతి ఎడిషన్ ఇన్చార్జి చల్లా నవీన్ కుమార్, సీనియర్ నాయకులు హుస్సేన్, మధు సుధన్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, నాయకులు శ్రీనివాస రాజు, నాగ ప్రసాద్, మురళీ, వీడియో జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు స్నేహల్, ఎల్ల గౌడ్, శేఖర్, నాగేష్, సురేష్, గంగాధర్, ఫోటో జర్నలిస్టు రఫీ, కీర్తన అనాథ శరణాలయం నిర్వాహకులు విజయ్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో..

ఆలూరులో..

కోసిగిలో..

ఆదోనిలో..

పెద్దకడబూరులో..

ప్రపంచ స్థాయిలో లయన్స్ ఇంటర్నేషనల్ సేవలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షతన కేఎన్ఆర్ స్కూల్ ఆవరణలో శనివారం జరిగింది. లయన్ దుర్గా నాగేశ్వర రావు ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్‌గా నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. విశిష్ట అతిథి లయన్ డాక్టర్ బాల మద్దయ్య మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలకు సైతం విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 1.4 మిలియన్ మెంబర్లతో 45 వేల క్లబ్బులతో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజం పట్ల బాధ్యతతో నడుచుకోవాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ముఖ్య అతిథులు, క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. జోన్ చైర్మన్ ప్రభాకర్, సీడీజీ గిరి, ఉపాధ్యాయులు, సభ్యులు పాల్గొన్నారు.

68వ భాగవత సప్తాహ పఠనం



విశాలాంధ్ర - మద్దికెర : మండల పరిధిలో ఎం.అగ్ర హారం గ్రామంలో పడమటి శివాలయంలో శనివారం వ్యాసా శ్రమం శ్రీ మలయాళ స్వామి రామదాస్ యోగానంద స్వాముల వారి ఆశీస్సులతో సప్తాహ పఠనం 7 పగళ్ళు, 7 రాత్రులు నిరంతరం శ్రవణ టీకా తాత్పర్య ములతో సంపూర్ణ సప్తాహ కార్యక్రమం నిర్వహించబడునని సప్తాహ కమిటీ అధ్యక్షుడు ఆదూరి నాగేశ్వరరావు చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం చాలా గొప్ప హిందూ దేశమని, ప్రతి ఒక్కరు హిందూ ధర్మాన్ని కాపాడాలన్నారు. ప్రతి ఒక్కరు సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. సప్తహ కార్యక్రమానికి హాజరైన అతిథులకు, పండితులకు, భక్తాదాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నదాన కార్యక్రమంతో పాటు తీర్థప్రసాదాలు సమర్పిస్తామన్నారు. పెద్ద వీరన్న, గంగాధర్ రెడ్డి, ప్రకాష్, సరస్వతి, రాముడు, పరమేష్, వకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల పరిధిలోని గోనెగండ్ల, గంజిహళ్లి, రెండు గ్రామాల మధ్య ఎల్ఎల్‌సీ దగ్గర బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొని బోయ దరగన్న (30) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సీఐ గంగాధర్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేశారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు గంజిహళ్లి గ్రామానికి చెందిన బోయ దరగన్న, గంజిహళ్లి గ్రామం నుంచి గోనెగండ్లకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. గోనెగండ్ల నుంచి జీనియస్ గ్లోబల్ స్కూల్ బస్సు విద్యార్థులును ఎక్కించు రావడానికి బయలు దేరింది. రెండు గ్రామల మధ్యలో ఎల్ఎల్‌సీ కాలువ దగ్గర బస్సు, ద్విచక్ర వాహనం ఢీ కొని బోయ దరగన్న అక్కిడి అక్కడే మృతి చెందాడు. బోయ దరగన్నకు భార్యా బాలక్క, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

ఘనంగా శ్రీశ్రీశ్రీ మారెమ్మ దేవి జాతర మహోత్సవం

విశాలాంధ్ర-ఆదోనిటౌన్: న్యూ గాంధీనగర్‌లో వెలసిన శ్రీశ్రీ మారెమ్మ దేవి 31వ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు బొగ్గుల ఈరన్న, బి.మారన్న టీ.వీరేష్ తెలిపారు. శనివారం ఈ జాతర మహోత్సవ వివరాలను వారు వెల్లడిస్తూ తుంగభద్ర నుండి తీసుకువచ్చిన నది జలాలను స్థానిక రైల్వే స్టేషన్ నుండి మేళ తాళాలతో, కలశాలతో ఊరేగింపుగా తీసుకొని వచ్చి అమ్మవారికి ప్రతిష్టిస్తామని, ఆ సంవత్సరం నూతనంగా వివాహాలు జరిగిన జంటలు అమ్మవారి ఆలయం ముందు వినాయక పూజ, కుంకుమార్చన, హెూమ యజ్ఞం చేస్తారని తెలిపారు. అనంతరం అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని సాయంత్రం అమ్మవారి వెండి విగ్రహం పల్లకిలో న్యూగాంధీ నగర్, క్రాంతి నగర్‌లలో ఊరేగింపు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ఆవుల సురేష్, ఎస్.నాగరాజు, ఆర్.ఈరన్న, హెచ్.గోపాల్ కె.ఉరుకుందు, టి.గోపి, ఎన్.కె.సోమశేఖర్. ఆనందు టి.బసవరాజు, పరమేష్, రాము, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్యకు నిరసనగా శనివారం కర్నూలులోని రాజ్‌విహార్ సర్కిల్‌లో ధర్నా చేస్తున్న జూనియర్ డాక్టర్లు, విద్యార్థులు

జీనియస్ గ్లోబల్ పాఠశాలపై చర్యలు

విశాలాంధ్ర -గోనెగండ్ల: జీనియస్ గ్లోబల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని సీఐ గంగాధర్‌కు విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏపీఎస్ఎఫ్, డీఎస్‌వైఎఫ్, వైఎస్సార్ఎస్‌యూ సంఘాల ఆధ్వర్యంలో కర్నూలు, ఎమ్మిగనూరు, ప్రధాన రహదారులపై రాస్తారోకో, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీనియస్ గ్లోబల్ స్కూల్ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొని బోయ దరగన్న మృతి చెందాడని, ఆ కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియ చెల్లించాలని డిమాండ్ చేశారు. పూజారి ముని స్వామి, మద్దిలేటి, శేఖర్, వీరేష్ యాదవ్, నరసన్న, మహేంద్ర బాబు, రాజేష్, ఉదయ్, ఉసేన్, వెంకటేష్, సోమశేఖర్, షరీఫ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జి.పుల్లయ్య కళాశాలలో టేడెక్స్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : జి.పులయ్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం స్వాతంత్ర సంస్థ వేదికగా దేశ నలుమూలల నుంచి వచ్చిన ప్రముఖ వక్తలు దేశంలో సమకాలిన అంశాలపై చేసిన ప్రసంగాలు ప్రేక్షకులను ఆలోచింప చేశాయి. పలు రంగాల నుంచి 21 మంది వక్తలు దేశంలో జరుగు తున్న వివిధ అంశాలపై వారి అభిప్రాయాలను వెల్లడించారు. అందరూ సామాజిక బాధ్యత, పర్యావరణం వినోదం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల ఆవశ్యకత, అంకుర పరిశ్రమల స్థాపనకు ఉన్న అంశాలను చర్చించారు. ముఖ్య అతిథి కళాశాల వ్యవస్థాపకులు జీపుల్లయ్య మాట్లాడుతూ వేదికలు పలు ఆవిష్కరణలకు దారి తీస్తాయన్నారు. కళాశాల చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్ మాట్లాడుతూ ఈ వేదికలు వ్యక్తిత్వ నైపుణ్యాలు పెంచుతాయన్నారు. సుమారు 400 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ ప్రొ.జి.శశికుమార్ తెలిపారు.

మరోసారి వాయిదా పడ్డ విద్యా కమిటి ఎన్నిక

విశాలాంధ్ర - నందవరం : మండల పరిధిలోని కనక వీడు గ్రామంలో విద్యా కమిటీ ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డాయి. ఈ నెల 8న జరిగిన విద్య కమిటీ ఎన్నికల్లో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడడంతో ఆ ఎన్నికలను వాయిదా వేశావని మండల విద్యాధికారి రఘునాథ్ తెలిపారు. దీంతో నేడు జరగాల్సిన నేడే 17న ఎన్నికలు జరుగుతాయని, మొదట నోటిఫికేషన్ ఇచ్చిన ముందస్తు సమాచారంతో భద్రత కారణాల దృష్ట ఎన్నికలు మరోసారి వాయిదా వేస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ, పోలీసులు తెలిపారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - మంత్రాలయం : పార్వతి కుటుంబానికి న్యాయం చేయకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ బాష డిమాండ్ చేశారు. మండలంలోని రచ్చమరి గ్రామం ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ నందు పదో తరగతి చదువుతున్న పార్వతి అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. దానికి నిరసనగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంత్రాలయం నియోజకవర్గంలో విద్యాసంస్థలు బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. బంద్ అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు వందల మంది విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, డి.సోమన్న, ఎస్. షాబీర్ బాషలు మాట్లాడుతూ విద్యార్థి ఆత్మహత్య జరిగి 12 రోజులు గడుస్తున్నా ఆత్మహత్య గల కారణాలు ఇంతవరకు వెలికి తీయక పోవడానికి కారణమేమిటన్నారు. హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారని, పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన పోలీస్ శాఖ ఎందుకు చొరవ తీసుకోవడం లేదన్నారు. హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి వారిపై చర్యలు తీసుకునేంతవరకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి తల్లి దండ్రులకు అండగా ఉండి, పోరాడతామన్నారు. ఏఐఎస్ఎఫ్, జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, వీరేష్ నాయకులు, దివాకర్, మైకల్ రాము వీరేష్ గోవిందు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - దేవనకొండ : మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తెర్నెకల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని ఒక మంచి ఉద్దేశంతో ప్రవేశపెట్టడం జరిగిందని, రాష్ట్రంలోని విద్యార్థుల డ్రాప్ అవుట్ సంఖ్యను తగ్గించాలని, పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అయితే పాలకుల నిర్లక్ష్యం వల్ల మధ్యాహ్న భోజన పథకం నీరు గారే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ వారికి గౌరవ వేతనం ఇచ్చి, పెండింగ్‌లో ఉన్న జీతాలను విడుదల చేయాలన్నారు. విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేసి, పౌష్టికాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు,భాస్కర్ మండల నాయకులు ఉమేష్,అరవింద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: రాయలసీమలోనే ప్రాముఖ్యత కలిగిన ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని రైతు సంఘం సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి వెంకన్న, ఏపీ రైతు సంఘం నియో జకవర్గ కార్యదర్శి ఎల్లప్ప, ఏఐటీయూసీ జిల్లా సమితి హుసేన్ డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు అమ్మకానికి తెచ్చిన వేరుశనగ కాయలు కొట్టుకుపోయినందున డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. వారు మాట్లాడుతూ వరస కరువు కాటకాలతో అలమటిస్తూ వ్యవసాయమే దిక్కుగా భావిస్తూ కష్టాన్నయినా, నష్టం అయినా భరిస్తూ వ్యవసాయం చేసి వచ్చిన అరకోరా దిగుబడులను అమ్మకానికి తెచ్చిన వ్యవసాయ మార్కెట్ యార్డులో డ్రైనేజీ వ్యవస్థ లోపంతో వర్షపు నీటిలో కొట్టుకుపోయిందని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఇప్పటికైనా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండే విధంగా ముందస్తు ప్రణాళికలతో అండర్ డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మార్కెట్ యార్డ్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

మెరుగైన మౌలిక వసతులు కల్పించండి

విశాలాంధ్ర-దేవనకొండ రూరల్: మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నందు మెరుగైన మౌలిక వస తులు కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్య దర్శి ఎం.రామాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం ఏఐవైఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో వైద్యాధికారి కళ్యాణ్‌కు ప్రభుత్వా సుపత్రిలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన కనీస వసతులు కల్పించడంలో మండల స్థాయి అధికారులు విఫలం చెందారని వారు ఆరోపించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు చాలీచాలని బెడ్లు ఉన్నాయన్నారు. ఎక్కువ సంఖ్యలో రోగులు వస్తే నేలపైనే పడుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గతంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు కేరాఫ్ అడ్రస్‌గా దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొదటి స్థానంలో ఉండేదన్నారు. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కోసం మహిళలు వ్యయ ప్రయాసలు ఎదుర్కొంటూ సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. మండల కేంద్ర ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కొనసాగే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. యువజన సంఘం మండల నాయకులు భాస్కర్, వీరాంజనేయులు, నాగేంద్ర పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 18, ఆగష్టు 2024

రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తాం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: చిన్నపాటి వర్షానికి ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అమ్మకానికి తీసుకువచ్చిన దిగుబడులు వర్షపు నీటిలో కొట్టుకపోవడము బాధాకరమని టీడీపీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ సభ్యురాలు గుడిసే కృష్ణమ్మ అన్నారు. శనివారం టీడీపీ కార్యకర్తలతో కలసి ఆమె వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను పరిశీలించారు. మీడియాతో మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు పరిహారం వచ్చే విధంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకితో మాట్లాడతానని భరోసా ఇచ్చారు. శుక్రవారం కురిసిన భారీ రైతులు అమ్మకానికి తీసుకొచ్చిన వేరుశెనగ కొట్టుకు పోవడంతో మిగిల్చిందని ఆమె బాధపడ్డారు. మార్కెట్ యార్డ్ కార్యదర్శితో సుదీర్ఘ సమయం పాటు పలు సమస్యలపై చర్చించి, నష్టపోయిన రైతుల డేటాను తీసుకోవడం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.

పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : 18 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకుని పనులు చేయిస్తే యజమానులపై చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శోభారాణి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని పలు షాపులు, స్లాబ్ ఫ్యాక్టరీలు, మెకానిక్ షాపులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం స్పెషల్ డ్రైవ్‌లు నిర్మిస్తున్నామని తెలిపారు. 18 ఏళ్లలోపు బాల కార్మికుల చేత పనులు చేయించడం చట్టరీత్యా నేరమన్నారు. వారి చేత పనులు చేయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. వీరి వెంట ఐసీపీఎస్ కౌన్సిలర్ సునీల్ కుమార్, నాగజ్యోతి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ డోన్ నీలిమ, సంధ్య, ఎమ్మార్పీ అకౌంటెంట్ కాంతారావు, పోలీసులు పాల్గొన్నారు.

మేయర్ కమీషన్లు తీసుకోవడం తప్ప అభివృద్ధి చేసింది శూన్యం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : పారిశుద్ధ్య కార్మికుల నియామకం విషయంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పేరు ప్రస్తావించి మేయర్ ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడంపై కార్పొరేటర్లు, టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో వారు విలేకరులతో మాట్లాడారు. కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బీ.వై రామయ్య కమీషన్లు తీసుకోవడం తప్ప అభివృద్ధి చేయలేదని వారు ఆరోపించారు. మున్సిపల్ ఆఫీసులో కూర్చొని సెటిల్మెంట్లు చేయడం తప్ప ఆయన చేసిందేమీ లేదన్నారు. మే నెలతో పారిశుద్ధ్య వర్కర్ల కాలపరిమితి ముగిసిపోయిన నేపథ్యంలో వెంటనే కౌన్సిల్‌లో ఆమోదంపెట్టి కొత్త వారిని తీసుకోవడం జరిగింద న్నారు. కౌన్సిల్ ఆమోదం తెలిపిన అజెండాలో కొత్త వర్కర్లను తీసుకోవాలనే ఉందని కార్పొరేటర్లు తమ వద్ద ఉన్న పత్రాలు చూపించారు. గతంలో మేయర్ తీసుకున్న 180 మంది వర్కర్లను ఔట్‌సోర్సింగ్ కింద చేస్తామని మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకొని పనిలోకి తీసుకు న్నారని మండిపడ్డారు. ఇన్ని రోజులు అధికారంలో ఉండి కూడా ఈ వర్కర్లను ఎందుకు ఔట్‌సోర్సింగ్ కింద చేయలేదని ప్రశ్నించారు. పేద ప్రజల వద్ద డబ్బులు తీసుకొని ఔట్‌సోర్సింగ్ కిందకు తీసుకోకుండా వాళ్ల రోడ్డున పడే స్థితికి తీసుకొ చ్చారని మేయర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము నియమించిన వర్కర్లలో ఎవ్వరి దగ్గర ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని కార్పొరేటర్లు తెలిపారు. మంత్రి టీజీ భరత్ ఆదేశాలతో కొత్త వర్కర్లను తీసుకు న్నామన్నారు. కరోనా సమయంలో పనిచేసిన వారిని తీసివేసి కొత్తవారికి ఎందుకు తీసుకున్నారని నాయకులు ప్రశ్నించారు. కార్పొరేటర్లు పరమేష్, జకియా అక్సారీ, లతీఫ్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, మాజీ కార్పొరేటర్లు రామాంజ నేయులు, గున్నామార్క్, సుంకన్న, ఖాదర్ బాష, అకీమ్, మోయిన్ బాషా, శేషు యాదవ్, సీనియర్ నాయకులు శేషగిరి శెట్టి, పాల్ రాజ్, ఏసు, తారనాథ్, బాలు, ఇబ్రహీం, చెన్న, విక్రమ్ సింగ్, చిన్నమ్మి, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి జూటూరు రవి, లక్ష్మి, మనీష్, సురేంద్ర, శ్రీకాంత్, రామకృష్ణ, హరి, ఊట్ల రమేష్, రామయ్య యాదవ్, క్రిష్ణ, బాలయ్య, నరసింహులు, నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైద్య సేవలు బహిష్కరించిన వైద్యులు

విశాలాంధ్ర - తుగ్గలి: కలకత్తా నగరంలో మహిళా వైద్యురాలిపై జరిగిన సంఘటనకు నిరసనగా మండల కేంద్రమైన తుగ్గలి ప్రభుత్వ ఆసుపత్రికి ఆవరణలో నిరసన తెలుపుతూ శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు అన్ని వైద్య సేవలను నిలిపివేసి తమ నిరసన తెలియజేశారు. డాక్టర్లపై జరుగుతున్న దాడులను సామూహికంగా ఖండించారు. ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ ఆధ్వర్యంలో డాక్టర్లు వైద్య సిబ్బంది నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

కందులు క్వింటా గరిష్టతర రూ.9109

విశాలాంధ్ర - జిల్లా పరిషత్: కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు శనివారం వివిధ పంటల ఉత్పత్తులు వచ్చాయి. కందులు రెండు క్వింటాళ్లు కనిష్ట ధర రూ.2109, మధ్యంతర ధర రూ. 9109, గరిష్ట ధర రూ.9109 పలికింది. వేరుశనగలు గరిష్ట ధర రూ.7209, ఆముదం ధర రూ.5723, ఉల్లిగడ్డ ధర రూ.3337 వ్యాపారులు రైతులు తెచ్చిన వాటిని కొనుగోలు చేశారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్ మోమిత పై అత్యాచారం చేసి చంపేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెడ్ డాక్టర్ కల్పన డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సిబ్బంది, మెడికల్ షాప్ యజమానులు విధులను బహిష్కరించి నాలుగు స్తంభాల కూడలి దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూనియర్ వైద్యురాలిపై అత్యంత అమానుషంగా అత్యాచారం చేసి చంపేసిన నిందితులను బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రమణ్యం, ఆది నాగేష్, హారిక, వెంకటేశ్వర్లు, రాజేష్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు, ప్రైవేట్ వైద్యులు పాల్గొన్నారు.

హత్యకు నిరసనగా ఆందోళన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కలకత్తా నగరంలో మహిళ వైద్యురాలిపై అత్యాచారం, హత్యకు నిరసనగా ఆళ్లగడ్డ పట్టణంలో శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు అన్ని వైద్య సేవలను నిలిపివేసి తమ నిరసన తెలియజేశారు. డాక్టర్లపై జరుగుతున్న దాడులను సామూహికంగా ఖండించారు. ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి అనంతరం ర్యాలీ మానవహారం నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసిల్దార్ జ్యోతి రత్న కుమారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం డాక్టర్ మృతికి సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ తిరుపాలయ్య, డాక్టర్ శబరిష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వంగాల దస్తగిరి రెడ్డి , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ రిజిస్టర్ ఆదినారాయణకు సన్మానం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: జిల్లాలో ఉత్తమ సబ్ రిజిస్టర్‌గా ఎంపికైన ఆత్మకూరు సబ్ రిజిస్టర్ ఆదినారాయణను శనివారం డాక్యుమెంట్ రైటర్లు ధను, ప్రతాప్, రమేష్, రజాక్‌లు ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవలందించినందుకుగాను స్వాతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్ ఉత్తమ అవార్డు అందుకున్న ఆత్మకూరు సబ్ రిజిస్టర్ ఆదినారాయణను రిజిస్టర్ కార్యాలయంలో బొకే, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రైటర్లు మాట్లాడుతూ ఆత్మకూరు సబ్ రిజిస్టర్ నంద్యాల జిల్లాలో ఉత్తమ సబ్ రిజిస్టర్‌గా ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. అవసరమైనంత మేరకు ప్రజలకు అన్ని విధాలుగా సహకరిస్తూ ఉంటారని అన్నారు. జిల్లాకే ఉత్తమ సబ్ రిజిస్టర్‌గా ఆదినారాయణ ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కూన రమేష్, వంశి, రామయ్య పాల్గొన్నారు.

అత్యాచార దాడులపై కఠినమైన చట్టాలను చేయాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : కోల్ కత్తాలోని ఆర్జీ కార్ వైద్యా కళాశాల ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన నిందుతులను కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే జునైద్ బాష డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి గౌడ్ సెంటర్ నందు ఘటనకు నిరసనగా పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోల్ కత్తాలో మెడికో విద్యార్థిని అత్యాచార ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, మహిళలపై హింసను ప్రేరేపించే మద్యం, మత్తు పదార్థలను నిషేదించాలనిన్నారు. ఇలాంటి దారుణమైన దాడులు పునరావృత్తం కాకుండా మహిళల భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్, ఇంతియాజ్, మోహన్, రాజు శేఖర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

పొలం బాట పట్టిన ఆదర్శ విద్యార్థులు

విశాలాంధ్ర - రుద్రవరం: వ్యవసాయంలో రైతులు పడుతున్న కష్టాలు ఒకటి కాదు, రెండు కాదు, ఎన్నో ఉన్నాయి. వీటిని కళ్లారా చూసేందుకు పదరా, పదరా నీ అడుగుకి పదును పెట్టి కదలరా, ఈ పుడమిని అడిగి చూడ పదరా, పదరా అంటూ అడుగులో అడుగు వేసుకుంటూ ఒకరి వెంట ఒకరు వందలాదిమంది విద్యార్థిని, విద్యార్థులు రైతుతో కలిసి వరిని నాటేందుకు బురదలోకి దిగిన సంఘటన మండలంలోని ఆదర్శ పాఠశాలలు చోటుచేసుకుంది. శనివారం మండలంలోని ఏపీ మోడల్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు అధ్యక్షతన ఉపాధ్యాయ బృందంతో కలిసి తువ్వపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు వరి మడి సాగు చేసుకుంటుండగా వ్యవసాయంలోమెళకువలు తెలుసుకునేందుకు శనివారం పొలం బాట పట్టారు. అగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతి ప్రియా ఆధ్వర్యంలో విద్యార్థినీలు పొలానికి వెళ్లి నాటు వేసినారు. ఈ సందర్భంగాప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తకాలు మనకు కొన్ని నేర్పుతాయి. ఇప్పుడు క్షేత్రస్థాయి అధ్యయనం జీవితాన్ని నేర్పుతుంది అని అందరూ కలిసి కదిలారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, కిరణ్ కుమార్, సుధాకర్ బాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరిగిన పాఠశాల కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని ముద్దట మాగి పాఠశాలలో శనివారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. గతంలో ఎన్నికల్లో ఇరువర్గాలు పదవుల కోసం ఎత్తుకుపై ఎత్తులు వేసి వాయిదా వేశారు. దీనితో మండల విద్యాధికారి సత్య నారాయణ ఆదేశాల మేరకు హెడ్మాస్టర్ జయరాజ్ ఎన్నికలు నిర్వహించి 15 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక జరిపించారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్‌గా టి.దేవేంద్ర, వైఎస్ చైర్మన్‌గా హెచ్ రంగమ్మ ఎన్నికయ్యారు. గ్రామ ప్రజలు పెద్దలు చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు హెడ్మాస్టర్, ఎస్సై బాల నరసింహులు శాలువా కప్పి పూలమేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ జయరాజ్, గ్రామ పెద్దలు బీరప్ప, తిమ్మారెడ్డి యాదవ్, చాగప్ప, గర్జప్ప, గాది లింగ, నేనీ కప్ప, బసప్ప, మైలారి, భీమ్ రెడ్డి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలి హత్యకు నిరసనగా నంద్యాలలో వైద్య సేవల నిలిపివేత

విశాలాంధ్ర - నంద్యాల: కోల్ కత్తాలో ఆర్‌జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఈ నెల 9న రాత్రి డ్యూటీలో ఉన్న మహిళా వైద్యురాలిపై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి, పాశవికంగా హత్య చేసిన కేసులో సత్వర న్యాయం డిమాండ్ చేస్తూ జాతీయ ఐఎంఏ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ శాఖలు ఇచ్చిన పిలుపు మేరకు నంద్యాల ఐఎంఏ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు పట్టణంలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రు లలో అత్య వసర సేవలు మినహాయించి, ఓపిడి సేవలు, అత్యవసరం కాని శస్త్ర చికిత్సలు పూర్తిస్థాయిలో నిలిపి వేశారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ జి. రవికృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వసుధ రాణి, డాక్టర్ పనీల్, రాష్ట్ర శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ మధుసూదన రావు, శాంతిరం జూనియర్ డాక్టర్ల సంఘం నాయకులు డాక్టర్ అఖిల్‌ల సారథ్యంలో నంద్యాల ఐఎంఏ వైద్యులు, శాంతిరాం వైద్య కళాశాల జూనియర్ డాక్టర్లు కలిసి స్థానిక మధుమణి నర్సింగ్ హెూమ్ నుండి పద్మావతి నగర్ ఆర్చి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 500 మంది వైద్యులు ర్యాలీలో పాల్గొని, పద్మావతి నగర్ ఆర్చ్ దగ్గర ధర్నా చేశారు.

రాష్ట్రంలో వైద్యుల ఒకరోజు సమ్మె విజయవంతం - ఐఎంఏ రాష్ట్ర యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవికృష్ణ : రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం అన్ని నగరాలు, పట్టణాలలో అత్యవసర సేవలు మినహాయించి పూర్తిస్థాయిలో వైద్య సేవలు నిలిపివేశారని, ఐఎంఏ రాష్ట్ర శాఖ చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం అయిందని ఐఎంఏ రాష్ట్ర కమిటీ చైర్మన్ డాక్టర్ రవికృష్ణ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఈ నిరసన తర్వాత ప్రభుత్వాలు తీసుకునే చర్యలను బట్టి ఐఎంఏ జాతీయ నాయకత్వం, రాష్ట్ర ఐఎంఏ తదుపరి కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని, తమ న్యాయమైన డిమాండ్లు సాధించే వరకు వైద్యుల ఉద్యమం వివిధ రూపాలలో కొనసాగుతుందని, అవసరమైతే భవిష్యత్తులో నిరవధిక సమ్మె నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

మహిళా హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : రాయలసీమ విశ్వ విద్యాలయానికి అనుబంధంగా ఉన్న పురుషులు మహిళా హాస్టల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు అందరు సహకరించాలని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎన్‌టీకే నాయక్ తెలిపారు. శనివారం వీసీ కాన్ఫరెన్స్ హాల్లో హాస్టల్ నిర్వహణకు సంబంధించి ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. తరగతులు జరిగే సమయంలో ఏ ఒక్క విద్యార్థి హాస్టల్ గదిలో ఉండకుండా సెక్రటరీ సిబ్బంది గమనించాలన్నారు. యూనివర్సిటీ లైబ్రరీ ప్లేగ్రౌండ్ జిమ్ సెంటర్‌ను వినియోగించుకునే విధంగా విద్యార్థులు ప్రోత్సహించాలన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలో విద్యార్థులు ఎప్పుడుపడితే అప్పుడు రాకపోకలు సాగించడానికి వీలు లేదన్నారు. విద్యార్థులను నిర్ణీత సమయం వరకే రాష్ట్రంలోకి అనుమతించాలన్నారు. హాస్టల్లోని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలన్నారు. హాస్టల్లో నీతి కొరత విషయాన్ని జిల్లా మంత్రాలు దృష్టికి తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. కర్నూలు నగరపాలక సంస్థ వారికి రూ.80 లక్షల రూపాయలు చెల్లించి పైప్ లైన్ నిర్మాణాన్ని చేపట్టిన యూనివర్సిటీ నీతి సరఫరా కావలేదు అన్నారు. హాస్టల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలన్నారు. సంబంధిత ఉద్యోగులందరూ వీధి నిర్వహణలో ఏమాత్రం ఆలస్యం చూపిన సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో రిజిస్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, ఆచార్య సి.విశ్వనాథరెడ్డి, డాక్టర్ వై.హరి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యులు, ప్రైవేటు వైద్యులు నిరసన

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లోని కలకత్తా నగరంలో లేడీ డాక్టర్‌పై హత్యాచారం, హత్యకు నిరసనగా ప్రభుత్వ వైద్యులు శనివారం నిరసన తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యులు ర్యాలీగా ప్రభుత్వ వైద్యశాల నుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన కలకత్తా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మహిళా డాక్టర్‌ను అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి కిరాతకంగా గొంతు కోసి హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, హెడ్ నర్స్ ఇంద్రావతి, రికార్డ్ అసిస్టెంట్ నాగబాబు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వంద రోజుల లక్ష్యాలను సాధించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వంద రోజుల ప్రణాళికలో పొందుపరచిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ సదస్సులు, హౌసింగ్, ఉపాధి హామీ తదితర అంశాలపై తహసీల్దార్లు, ఎంపిడిఓలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వంద రోజులు, ఏడాది, 5 ఏళ్లు లక్ష్యాలను ఏర్పరుచుకుని జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముందుగా వంద రోజుల ప్రణాళికలో కేటాయించిన లక్ష్యాలను సాధించే దిశగా మండల, జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సదస్సులను అధికారులు సీరియస్‌గా తీసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సు లకు సంబంధించి ప్రభుత్వం త్వరలో తేదీలను ప్రకటిస్తుందన్నారు. మండల స్థాయిలో సమస్యలు పరిష్కరించకపోవడం వల్ల ప్రతి సోమవారం సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి ఎక్కువగా వస్తున్నారన్నారు. జాయింట్ కలెక్టర్ బి.నవ్య మాట్లాడుతూ ఈ-క్రాప్ బుకింగ్ కు సంబంధించి సెప్టెంబరు 15 నాటికి పూర్తి చేయాలన్నారు. కౌలుదారు పేరు కూడా తప్పని సరిగా ఈ-క్రాప్ బుకింగ్ లో కనిపించాలన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్డీవోలు, జిల్లా అధికారులు ఎంపీడీవోలు, తహసీల్దార్లు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

అత్యాచారం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - మద్దికెర : పశ్చిమ బెంగాల్లోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం హత్యకు నిరసనగా శనివారం మద్దికెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని రాగిణి, శ్రీ విద్యా సాయి విద్యా సంస్థల ప్రిన్సిపల్, డైరెక్టర్ వెంకట మాధవ్, సునీతల ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది విద్యార్థులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు. హత్యకు గురైన దేశ్నాథ్ స్మృతికి న్యాయం చేయాలని, మహిళా డాక్టర్లకు భద్రత కల్పించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, ప్రజలను కాపాడే డాక్టర్లపై దాడులు జరిగితే ప్రజలను ఎవరు కాపాడుతారని, డాక్టర్లపై జరిగే దాడులను వెంటనే ఆపాలని ఆరోగ్య సిబ్బంది, శ్రీ విద్యా సాయి సంస్థల విద్యార్థిని, విద్యార్థులు వీధి వీధిన గళం విప్పారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాష, ఆరోగ్య పర్యవేక్షకులు సూర్యనారాయణ, కృష్ణమ్మ, జూనియర్ అసిస్టెంట్ సురేంద్ర, ఆరోగ్య కార్యకర్తలు, హెల్త్ ప్రొవైడర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి చెందేలా ప్రణాళికను రూపొందించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా రానున్న ఐదు సంవత్సరాలలో జిల్లా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికను సిద్ధం చేయాలని సీపీవో హిమ ప్రభాకర్ రాజు వర్క్‌షాప్‌కు హాజరైన అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఐదేళ్ల విజన్ ప్లాన్‌పై జిల్లా అధికారులతో నిర్వహించిన వర్క్‌షాప్‌లో సీపీవో హిమ ప్రభాకర్ రాజు పాల్గొని అధికారులకు శిక్షణ ఇచ్చారు. సీపీవో మాట్లాడుతూ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా రానున్న ఐదేళ్ల కాలంలో జిల్లా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ వారికి సమర్పించాలన్నారు. సమర్పించిన అనంతరం వాటిని పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని అన్నారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో రెండవ రోజు 20 శాఖల అధికారులు, మొదటి రోజు 25 శాఖల అధికారులు, మొత్తం 45 శాఖల అధికారుల ఈ వర్క్ షాప్‌లో పాల్గొన్నారని సిపిఓ తెలియజేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వారు వారి పరిధిలోని పొదుపు సంఘాలకు, మహిళా సంఘాల వారికి జీవనోపాదులు మెరుగుపరుచుట కొరకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి, మహిళా సాధికారత దిశగా, సుస్థిర అభివృద్ధి చెందేలా మహిళలందరికీ శిక్షణా తరగతులు, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.

గనులను తనిఖీ చేసిన అధికారులు

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : డోన్ మండల పరిధిలోని చిన్న మల్కాపురం గ్రామంలోని డోలోమెట్ మైండ్స్, వెల్దుర్తి మండల పరిధిలోని కలగొట్ల గ్రామంలోని ఎల్లో ఖనిజానికి సంబంధించిన క్వారీని రెండు కోరేలను శనివారం విజిలెన్స్ అధికారులు రాయల్టీ ఇన్‌స్పెక్టర్ వరహరి సిబ్బంది తనిఖీలు చేపట్టారు. లీజు దారులకు తమకు కేటాయించిన గనుల్లో పనిచేసుకుంటున్నారా, లేక వేరే చోట పనిలో చేపడుతున్నారా, సర్వే చేపట్టి తనిఖీలు చేపట్టారు. తనిఖీలు ఆధారంగా తీసుకొని, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి.రాజశేఖర్ విలేకరులకు తెలిపారు.

భద్రత కల్పించాలంటూ వైద్యులు ఆందోళన

విశాలాంధ్ర-ఆలూరు : కోల్ కతాలో ఆర్.జీ కర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలో ఈనెల 9వ తేదీన రాత్రి డ్యూటీలో ట్రైని మహిళ వైద్యరాలి పై అమనుషంగా సామూహిక అత్యాచారం చేసి, పశవికంగా హత్య చేసిన కేసులో సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, శనివారం ఉదయం పట్టణంలోని ఆసుపత్రి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా బయలుదేరి. ఈ సందర్భంగా డాక్టర్లు పైజునిసా, రామ కృష్ణ మాట్లాడుతూ కోల్ కత్తా వైద్యురాలి పై జరిగిన అత్యాచారం, హత్య కేసులో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి, సిబిఐ ఆధ్వర్యంలో త్వరగా నేర పరిశోధన పూర్తి చేసి, నేరానికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పడేలా చూడాలని, ఆసుపత్రులలో డ్యూటీలో ఉన్న వైద్యులకు, వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, వైద్యుల ప్రత్యేక రక్షణ చట్టాలు కేంద్ర స్థాయిలో తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాహీద్, నర్సులు దివ్య, హుస్సేన్ బి, పరిమిళ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ రంగనాథస్వామికి ఎంపీ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - నందికొట్కూరు: నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని తర్తూర్ గ్రామంలో వెలసిన ప్రముఖ వైష్ణవ దేవాలయంలో వెలసిన శ్రీరంగనాథస్వామి వారికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తర్తూరు గ్రామానికి చేరుకోగానే గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు శివారెడ్డిల ఆధ్వర్యంలో వందలాది మంది గ్రామస్తులు డప్పు, తప్పేట్ల వాయిద్యాలు, మేళతాలతో అపూర్వ స్వాగతం పలికారు. ఎంతో పురాతన చరిత్రగల మహిమానితుడు తర్తూరు శ్రీ రంగనాథస్వామిని శ్రావణ శనివారం దర్శనం చేసుకొని విశేష పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ పూజారులు పూంకుంభంతో, ఆలయ మర్యాదలతో ఎంపీ శబరికి స్వాగతం పలికి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేయించి తీర్థం ప్రసాదం అందించి, శేష వస్త్రంతో సన్మానించి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నాగేశ్వరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి, కరుణాకర్ రెడ్డి, గుణశేఖర్ రెడ్డి, పాములపాడు రమేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు

విశాలాంధ్ర - నందవరం : మండల పరిధిలోని పులిచింత, గంగవరం, పెద్దకొతిలి, చిన్న కొత్తిలి గ్రామాలకు ఆర్టీసీ విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించడం సంతోషమని, ప్రగతిశీల విద్యార్థి సంఘం కృషి పోరాటం ఫలితంగానే ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ తెలిపారు. శనివారం బస్సు ఏర్పాటు సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక గతంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యేవారని, ఆ గ్రామాల నుండి దాదాపు 100 మందికి ఉపయోగ విద్యార్థులు వివిధ స్థాయిల్లో చదువుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మఠం రాజశేఖర్, విద్యార్థులు విష్ణు, భూపాల్ పాల్గొన్నారు.

74 ఏళ్ల వృద్ధురాలికి చిన్నపేగుల వద్ద గడ్డకట్టిన రక్తం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : నగరానికి చెందిన 74 ఏళ్ల వృద్ధురాలికి అరుదైన సమస్య తలెత్తింది. ఆమె అప్పటికే మధుమేహం, అధిక రక్తపోటు లాంటి సమస్యలున్నాయి. దానికితోడు బృహద్ధమని నుంచి చిన్న పేగులకు రక్తం సరఫరా అయ్యే రక్తనాళం వద్ద రక్తం కొంతమేర గడ్డకట్టింది. దాంతో చిన్నపేగులకు సరఫరా నిలిచిపోయి, దాదాపు 50 సెంటీమీటర్ల పొడవున్న పేగు భాగం కుళ్లిపోయింది. ఫలితంగా తీవ్రమైన కడుపునొప్పి, వాంతు లతో ఇబ్బంది పడిన ఆమె తొలుత ఒక ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి, అక్కడినుంచి కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. ఆస్పత్రిలో ఆమెకు రెండు దశలుగా శస్త్రచికిత్స చేసిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ సూరా జానకిరామ్ ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. కర్నూలుకు చెందిన జి.లీలావతమ్మ కిమ్స్ హాస్పిటల్‌కు వచ్చేసరికే తీవ్రమైన కడుపునొప్పి, వాంతులతో బాధపడు తున్నారన్నారు. దీంతో ఆమెను ఎమర్జెన్సీలో చేర్చుకుని, సీటీ స్కాన్ తీసి చూస్తే చిన్న పేగులకు రక్తసరఫరా నిలిచిపోయిన విషయం తెలిసింద న్నారు. మొత్తం 4 మీటర్ల పొడవుండే చిన్న పేగుల్లో 50 సెంటీ మీటర్ల భాగం కుళ్లి పోయిందని, వెంటనే ఆమెకు అత్యవ సరంగా శస్త్ర చికిత్స చేసి, ముందుగా కుళ్లి పోయిన భాగాన్ని తీసేసినట్లు తెలిపారు. లోపల ఇంకా చిన్న చిన్న రక్తపు గడ్డలు సైతం ఉండడంతో మిగిలిన భాగాన్ని లోపల కుట్లు వేయకుండా, బయటకు తీసి పెట్టాల్సి వచ్చిందని, దీన్ని స్టోమా అంటారని తెలిపారు. రెండు భాగా లుగా అలా బయటపెట్టిన పేగుల లోంచే ఆమెకు మల విసర్జన జరుగుతుందని, అందుకోసం అక్కడ ఒక బ్యాగ్ పెట్టినట్లు తెలి పారు. 12 గంటల తర్వాత ఆమెకు ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టు డాక్టర్ అశోక్ రెడ్డి లోపల రక్తం గడ్డలు కరిగేందుకు థ్రాంబోలిటిక్ ఏజెంట్లు అనే ఇంజెక్షన్లు లోపలకు నేరుగా పంపారు. అలా 48 గంటల పాటు ఇంజెక్షన్లు ఇచ్చిన తర్వాత రక్తం గడ్డలన్నీ పూర్తిగా కరిగిపోయాయని నిర్ధారించుకున్న అనంతరం 6 వారాల తర్వాత అప్పుడు బయటకు పెట్టిన చిన్న పేగు భాగాలను రెండింటిని కలిపి, మళ్లీ యథాస్థానంలో లోపల పెట్టేనట్లు వెల్లడిం చారు. ఆ తర్వాతి నుంచి ఆమె సర్వసాధారణంగా ఆహారం తీసుకోవడం, మల విసర్జన మామూలు గానే అవ్వడం మొదలయ్యాయని, ఆమెకు ప్రస్తుతం పూర్తిగా నయమైందన్నారు. సాధార ణంగా ఇలాంటి కేసులు విజయవంతం అయ్యే అవకాశాలు తక్కువని, రోగికి ప్రాణా పాయం సైతం ఉంటుందనా&ంనరు. ఈ విషయా లన్నింటినీ రోగి కుమారుడికి ముందుగానే వివ రించి, వాని అనుమతితోనే శస్త్రచికిత్సలు చేశామ న్నారు. కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో ఉన్న అత్యా ధునిక పరికరాలు, అత్యున్నత నైపుణ్యం ఉన్న వైద్యుల కారణంగా శస్త్రచికిత్స పూర్తిగా విజయ వంతం అయ్యిందన్నారు. లీలావతమ్మ ఇప్పుడు మళ్లీ సర్వసాధారణ జీవితం గడుపుతున్నారని, రక్తం గడ్డకట్టడం అనేది సాధారణంగా కొలెస్ట్రాల్ స్థాయి ఎక్కువగా ఉన్నప్పుడు జరుగుతుందన్నారు. గుండెల వద్ద జరిగితే హార్ట్ ఎటాక్, మెదడులో జరి గితే బ్రెయిన్ స్ట్రోక్, కాళ్లలో జరిగితే గ్యాంగరిన్ లాంటివి సంభవిస్తాయని, వీటిని సమయానికి గుర్తించి, తగిన వైద్యం చేయడం చాలా ముఖ్యమన్నారు.